# కొండపూజ

గిరిజనులలో కనిపించే ప్రసిద్ధమయిన పూజ కొండపూజ. దీని ప్రస్తావన భారతంలో కూడ ఉంది.విశేషంగా నన్నయ తెనిగించిన దానిలో ఈ కొండపూజను వర్ణించాడు.

వివరణ ఎంత అద్భుతంగా ఉందో చూడండి. ఇందులో జానపద నృత్యకళను రంగరించి వర్ణించటం ఆ ఆదికవిగారికే చెల్లింది.

శ్రీకృష్ణుని సమక్షంలో పురజనులంతా రైవతకాద్రిని పూజించటానికి సర్వాంగ సుందరంగా వస్త్రభూషణాలని అలంకరించుకుని, వేణువులతో , మృదంగాలతో, పటహాది వాద్యధ్వనుల మధ్య ఆటలాడుతూ, పాటలు పాడుతూ ఇలా వెళ్ళారుట.

పొలుపుగ బూసి గట్టితో భూరి విభూతి ప్రకాశితంబుగా
గలయగదత్పురీ జనులు కాంస్యమృదంగ ముకుందవేణుకా
హళివలు వాద్యముల్ చెలగనాటలు బాటలు నొప్పనెల్ల వా
రలు జని చేసి రర్చనల్ రైవతకాద్రికి నుత్సవంబుతోన్

అలాగే ఈ పండుగ సమయాల్లో,కొండపూజ ఉత్సవ సమయాల్లో గిరిజనులు సురాపానం చేసి ఆడిపాడిన ఈ పద్యం చూడండి

గురుచయుగ్మముల్ గదలగొమ్మడు లందుల పుష్పముల్ పయిం
దొరగని దాగబంధు నితతుల్ చెదరన్ మదిరా మదంబునం
బరవశులయ్యు నింపెసగ బాడుచు దాళముగూడ మెట్టుచుం
దరుణియలొప్పనాడిరి ముదంబున దమ్ముజనాళి మెచ్చగన్

www.maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈ జానపద కళా విశేషం గురించి మీకు ఇంకా ఏవన్నా వివరాలు తెలిస్తే పంపించమని విన్నపము.

Keywords: jAnpada kaLA roopAlu, kaLA rUpam, konDa pooja, konDa pUja, girijana poojalu, girijana pUja

మాగంటి.ఆర్గ్ www.maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com